క్లుప్తంగా

ఏఎస్‌రావు టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల యాజమాన్యం

రామగిరి(నల్లగొండ): నల్లగొండ పట్టణంలోని ఏకలవ్య పాఠశాల విద్యార్థులు హైదరాబాద్ డాక్టర్ ఏఎస్‌రావు అవార్డ్స్ కౌన్సిల్ నిర్వహించిన మాథ్స్ అండ్ సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో ఉత్తమ ప్రతిభ చాటారు. పాఠశాలకు చెందిన జె.సంజన్ శ్రీ బన్సాల్, ఎం.విశాల్‌రెడ్డి, జె.రోహిత్, ఎం.అభివర్ధన్‌రెడ్డి సెకండ్ లెవల్‌కు ఎంపికైనట్లు పాఠశాల యాజమాన్యం పేర్కొంది. మంగళవారం ఆ పాఠశాలలో విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ అలుగుబెల్లి కరుణాకర్‌రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ వి. శ్రీపతిరెడ్డి, డైరెక్టర్ మారం శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడికి సన్మానం



సన్మానిస్తున్న బీసీ సంఘం నాయకులు

నల్లగొండ టౌన్: పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా వల్లకాటి రాజ్‌కుమార్ మంగళవారం సికింద్రాబాద్‌లోని హరిహర కళా మందిర్‌లో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా నల్లగొండ బీసీ సంక్షేమ సంఘం నాయకులు ఆయన్ను కలిసి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ మిర్యాల యాదగిరి, రావిరాల నరసయ్య, మిరియాల సోమయ్య, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ, పున్న రవీందర్, కుకుడాల ఏడుకొండలు, గంజి కృష్ణయ్య, యాదగిరి పాల్గొన్నారు.

ఇళ్ల సర్వే పరిశీలన

నల్లగొండ టూటౌన్ : ఇందిరమ్మ ఇళ్ల సర్వే పారదర్శకంగా చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ అన్నారు. మంగళవారం నల్లగొండ పట్టణంలోని 14వ వార్డులో ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేలో తప్పులకు ఆస్కారం ఇవ్వవద్దని, సర్వే వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలన్నారు. ఆయన వెంట శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, వార్డు ఆఫీసర్ కిషన్‌రావు పాల్గొన్నారు.

ఇళ్లు ఇవ్వాలని వినతి

మునుగోడు: నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ మండలంలోని గూడపూర్ గ్రామ అఖిలపక్ష పార్టీల నాయకులు మంగళవారం తహసీల్దార్ నరేందర్‌కు వినతిపత్రం అందజేశారు. గ్రామంలోని సర్వే నంబర్ 11,12,13.14,15,16,17ల్లోని మిగులు ప్రభుత్వ భూమిని గుర్తించి పేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. వినతిపత్రం అందచేసిన వారిలో అఖిలపక్ష పార్టీల నాయకులు దర్శనం వేణు, కమ్మంపాటి నర్సింహ, వేముల శ్రీరంగం, మేడి పెద్దులు, అక్కెనపల్లి సతీష్, దేశిడి వెంకన్న, నన్నూరి భూపతిరెడ్డి, దెండె మల్లేష్, సింగపంగ మల్లయ్య, ఉప్పరి యాదగిరి, పడగాల కాంతయ్య ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

నకిరేకల్: నకిరేకల్ పట్టణంలోని ఎవీఎం హైస్కూల్‌లో 2000-21లో ఎస్ఎస్‌సీ బ్యాచ్‌కు చెందిన రుద్రారపు విజయ్ అనారోగ్యంతో ఇటీవల మృతిచెందాడు. మృతుడికి భార్య ఇద్దరు కూమార్తెలు, కూమారుడు, తల్లి ఉన్నారు.నిరుపేద కుటుంబానికి చెందిన విజయ్ మృతితో ఆ కుటుంబం తీవ్ర ఇబ్బందులు పడుతోంది. విషయం తెలుసుకున్న మృతుడి పదో తరగతి బ్యాచ్ స్నేమితులు రూ.1.40లక్షలు పోగుచేసి మంగళవారం విజయ్ కుటుంబీకులకు అందజేశారు. కార్యక్రమంలో స్నేహితులు అవిరెండ్ల జనార్దన్, పరమేష్, గుండ్ల నవీన్, ఉన్నారు.

పంచాయతీ కార్మికుల ముందస్తు అరెస్టు



నకిరేకల్ పోలీస్‌స్టేషన్‌లో అరెస్ట్ అయిన పంచాయతీ కార్మికులు

సాక్షి నెట్‌వర్క్ : న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులు మంగళవారం చేపట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకున్నారు. నల్లగొండ, మునుగోడు, నకిరేకల్ నియోజకవర్గాల్లో సీఐటీయూ, గ్రామ పంచాయతీ కార్మికుల వర్కర్స్ యూనియన్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి ఆయా పోలీస్‌స్టేషన్లకు తరలించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడారు. పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చకుండా అక్రమంగా అరెస్ట్ చేయటాన్ని ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు. కార్మికులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలుచేయాలని కోరారు. అనంతరం వ్యక్తిగత పూచీకత్తుపై అరెస్ట్ చేసిన వారిని విడుదల చేశారు.

అస్తవ్యస్తంగా ఏఎమ్మార్పీ కాల్వలు

- పూడిక, ఏపుగా పెరిగిన కంపచెట్లతో ఇబ్బందులు
- సాఫీగా దిగువకు వెళ్లని నీరు
- ఆందోళనలో రైతులు

నకిరేకల్ : ఏఎమార్పీ కాల్వల నిర్వహణ సరిగా లేకపోవడంతో అస్తవ్యస్తంగా మారాయి. సాగు నీటి సౌకర్యాలు మెరుగు పరిచే లక్ష్యంతో నిర్మించిన ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్టు (ఎస్ఎల్‌బీసీ) ప్రధాన కాల్వ కంపచెట్లతో నిండిపోవడంతో నీటి విడుదల సమయంలో దిగువకు సాఫీగా వెళ్లడం లేదు. ఫలితంగా ఈ కాల్వ కింద ఉన్న గ్రామాల రైతులు ఆందోళన చెందుతున్నారు. జిల్లాలో 136కి లో మీటర్ల పొడవు ప్రవహించే ఏఎమ్మార్పీ ప్రధాన కాల్వకు నకిరేకల్ మండలం చివరిగా ఉంది. నల్లగొండలోని పానగల్లు ఉదయ సముద్రం నుంచి నకిరేకల్ మండలంలోని నడిగూడెం వద్ద ఉన్న మూసీ రిజర్వాయర్‌లో ఈ ఏఎమ్మార్పీ కాల్వ కలుస్తోంది.

30వేల ఎకరాలకు సాగు నీరు

ఏఎమార్పీ కాల్వ చివరి ప్రాంతంగా ఉన్న నకిరేకల్ నియోజకవర్గంలోని నకిరేకల్, కట్టంగూర్, కేతేపల్లి మండలాల్లో మొత్తం 30వేల ఎకరాలకు సాగు నీరందించాల్సి ఉంది. డీ-40 నుంచి చివరి డిస్ట్రిబ్యూటరీ డీ-55వరకు మొత్తం 16డిస్ట్రిబ్యూటరీల ద్వారా ఈ నియోజకవర్గానికి సాగు, తాగు నీరు అందించాలనే లక్ష్యంతో ఈ కాల్వ నిర్మించారు. 13 ఏళ్ల క్రితం రూ.44కోట్లతో డిస్ట్రిబ్యూటరీలు, పిల్ల కాల్వలు, పంట కాల్వలు నిర్మించినప్పటికీ సగం ఆయకట్టు కూడా నేరుగా నీరందించని పరిస్థితి నెలకొంది. ఈ కాల్వ పరిధిలోని చెరువులు, కుంటలను నింపడం ద్వారా భూగర్భ జలాలు పెరిగి బోర్లలో సమృద్ధిగా నీరుండి ఎక్కువ గ్రామాలకు పరోక్షంగా ఉపయోగపడుతుంది. పానగల్ ఉదయసముద్రం నుంచి దిగువన ఉన్న ఎమ్మార్పీ కాల్వకు నీటిని విడుదల చేయాలి. ఇక్కడి నుంచి నీటి విడుదల చేసినప్పటికీ కాల్వల్లో పూడిక, కంపచెట్లతో నిండిపోవడంతో నీటి ప్రవాహం సాఫీగా వెళ్లడంలేదు.



నకిరేకల్ శివారులో కంపచెట్లతో మూసుకుపోతున్న ఏఎమ్మార్పీ ప్రధాన కాల్వ



నెల్లిబండ శివారులో ఇలా..

కంపచెట్లు తొలగించాలి



ఏఎమ్మార్పీ కాల్వలో పెరిగిన కంపచెట్లను తొలగించాలి. కాల్వ నిండా కంప చెట్లు పెరిగిపోవడంతో నీటి విడుదల సమయంలో సాఫీగా వెళ్లడం లేదు. అధికారులు స్పందించి కాల్వలో పూడికతో పాటు పెరిగిన కంప చెట్లను తొలగించాలి.

–యానాల శ్రీనివాస్‌రెడ్డి, రైతు, నెల్లిబండ

‘మీటర్ ఒకరిది.. సబ్సిడీ మరొకరికి’పై ఆరా

సాక్షి ఎఫెక్ట్..

నల్లగొండ టూటౌన్ : నీలగిరి పట్టణంలో గృహజ్యోతి పథకం అమలు తీరుపై ‘మీటర్ ఒకరిది సబ్సిడీ మరొకరికి’ అనే శీర్షికతో మంగళవారం ‘సాక్షి’లో ప్రచురితమైన కథనానికి విజిలెన్స్, ట్రాన్స్ విజిలెన్స్ అధికారులు స్పందించారు. సంబంధిత శాఖల అధికారులు ఉదయం మున్సిపల్ కార్యాలయానికి వెళ్లి ఉద్యోగులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. గృహజ్యోతి పథకానికి దరఖాస్తు చేసుకున్న ఇద్దరు మహిళలతో మున్సిపల్ కార్యాలయంలో మాట్లాడారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలతో కూడిన నివేదికను అందించాలని విజిలెన్స్ అధికారులు మున్సిపల్ కమిషనర్‌కు సూచించారు.

ఘనంగా అభయాంజనేయ స్వామి వార్షికోత్సవాలు





నల్లగొండలోని ఆంజనేయ స్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు, హాజరైన మహిళలు

రామగిరి (నల్లగొండ): పట్టణంలోని కనకదుర్గ కాలనీలో అభయాంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. మంగళవారం వేదస్వస్తి, గోపూజ, యోగిని, క్షేత్రపాలక, వాస్తు, నవగ్రహ, సర్వతోభద్రమండల దేవతా ఆహ్వానాలు, ఆంజనే య స్వామికి విశేష అభిషేకం, అగ్నిప్రతిష్టలు నిర్వహించారు. సాయంత్రం శతమనుసూక్త వాహనం, అమ్మవారికి ఆరాధన, కుంకుమార్చన, మార్గతి దీపోత్సవం నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు వర్కాల బాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కుస్‌రెడ్డి, రాంరెడ్డి, కోశాధికారి మారం జగదీశ్వర్ రెడ్డి, వైదిక నిర్వాహకులు తోటపల్లి ఆనందశర్మ, కార్యనిర్వాహక అధ్యక్షుడు మారెడ్డి వెంకట్‌రెడ్డి, సభ్యులు కజ్జం జ్యోతి, నన్నూ రి విమల జంపరాతి లక్ష్మి, గోన కమలాకర్‌రావు, పాల్వాయి హరి ప్రసాద్, బండారు అంజయ్య, సుంకరబోయిన రామలింగయ్య, జాల లింగయ్య, కాలనీ అధ్యక్షుడు సంజీవరెడ్డి, తిరుగుడు రాంరెడ్డి పాల్గొన్నారు.

తెలంగాణలో లాఠీలు.. లూటీల రాజ్యం

- నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నకిరేకల్: తెలంగాణలో లాఠీలు, లూటీల రాజ్యం సాగుతోందని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అరాచకాల నుంచి లగిచర్ల రైతులను కాపాడలని కోరుతూ మంగళవారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నకిరేకల్‌లోని బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరాచక, దుర్మార్గ ప్రభుత్వాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. తమ భూమిని ప్రభుత్వం గుంజుకుంటుంటే ప్రతిఘటించిన పాపానికి కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్ల రైతులను జైల్లో పెట్టించారని ఆరోపించారు. ప్రభుత్వం రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తి వేసి అరెస్టు చేసిన వారిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, నకిరేకల్ మున్సిపల్ మాజీ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్, మాజీ జెడ్పీటీసీ తలారి బలరాం, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ప్రగడపు నవీన్‌రావు, నాయకులు గుర్రం గణేష్, పల్‌రెడ్డి మహిందర్‌రెడ్డి, రాచకొండ వెంకన్నగౌడ్, ధైద పరమేషం, పల్లే విజయ్, నోముల కేశవరాజులు,యానాల లింగారెడ్డి, ఎదుళ్ల వెంకటరమణ, బీమనబోయిన లింగరాజు, వంటల చేతస్,సంజయ్ తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రంతో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పాదూరి శంకర్‌రెడ్డి

నకిరేకల్(శాలిగౌరారం): శాలిగౌరారం వ్యవసాయ మార్కెట్ నూతన పాలకవర్గాన్ని నియమిస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. చైర్మన్‌గా మండలంలోని చిత్తలూరుకు చెందిన పాదూరి శంకర్‌రెడ్డి నియమితులయ్యారు. వైస్ చైర్మన్‌గా నరిగ నర్సింహ, డైరెక్టర్లుగా దైగుల్ల అయిలయ్య, కూతాటి సోమయ్య, బండపల్లి అంజమ్మ, రాజుల శ్రీనివాస్, దేవరకొండ జయరాజు, తుక్కాని లక్ష్మీనర్సింహారెడ్డి, షేక్ లతీఫ్, దానయ్య, పడాల రమేష్, తాందారి సత్తయ్య, బెలిదె రమేష్, తానం జోజిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ తాలూరి మురళితో పాటు మార్కెటింగ్ ఏడీఏ, శాలిగౌరారం పంచాయతీ ప్రత్యేక అధికారి నియమితులయ్యారు.

కేటీఆర్‌ను కలిసిన కార్మిక సంఘ నేతలు



కేటీఆర్‌తో సంఘ నాయకులు

నకిరేకల్ : మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కారానికి ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరుతూ హైదరాబాద్‌లో తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి జగదీష్‌రెడ్డికి ఆ పార్టీ కార్మిక విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిలివేరు ప్రభాకర్ ఆధ్వర్యంలో కార్మికులు మంగళవారం కలిసి వినతిపత్రం అందజేశారు.కార్మికులందరికీ ఉద్యోగ భద్రత కల్పించే విధంగా అసెంబ్లీలో ప్రస్తావించాలని కోరారు. కార్యక్రమంలో సంఘ నేతలు రూప్ సింగ్, నారయణ, వేముల మారయ్య, గురుజీ, వెంకటాద్రి, ప్రసాద్ తదితరులు ఉన్నారు.

పేదలపై పెరిగిన ప్రభుత్వ దమనకాండ

- మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి ఆరోపణ

నల్లగొండ టూటౌన్ : రాష్ట్రంలో పేదలపై ప్రభుత్వ దమనకాండ పెరిగిపోయిందని మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ఆరోపించారు. లగచర్ల రైతులపై అక్రమ కేసులు పెట్టి జైల్లో పెట్టడాన్ని ఖండిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం డీఈఓ కార్యాలయం ఎదుట ఉన్న అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. రైతులు, పేదలపై అక్రమ కేసులు బనాయించి జైల్లో నిర్బంధిస్తున్నారని విమర్శించారు. లగచర్లలో ఫార్మాసిటీ కోసం రైతుల భూములను బలవంతంగా ప్రభుత్వం లాక్కుందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రజాస్వామ్యం అపహాస్యం అయ్యిందన్నారు. రామన్నపేటలో అదానితో ప్రభుత్వం కుమ్మక్కై సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టడం, వేధించడం మానుకోకపోతె రానున్న ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కటికం సత్తయ్యగౌడ్, బొర్ర సుధాకర్, మాలె శరణ్యారెడ్డి, మందడి సైదిరెడ్డి, అభిమన్యు శ్రీనివాస్, వంగాల సహదేవరెడ్డి, మైనం శ్రీనివాస్, కొండూరు సత్యనారాయణ, ఎస్‌కె.కరీంపాషా, జమాల్‌ఖాద్రీ, రావుల శ్రీనివాస్‌రెడ్డి, బోనగిరి దేవేందర్, పల్‌రెడ్డి రవీందర్‌రెడ్డి, దేవ వెంకట్‌రెడ్డి, అయితగాని యాదయ్య పాల్గొన్నారు.



వినతిపత్రం అందిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేత

మర్రిగూడ: లగచర్ల రైతులపై ప్రభుత్వ తీరును నిరసిస్తూ బీఆర్ఎస్ నాయకులు మంగళవారం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి నిరసన తెలపారు.. కార్యక్రమంలో మాల్ మార్కెట్ మాజీ చైర్మన్ దంటు జగదీశ్వర్, రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ, నాయకులు చెరుకు లింగంగౌడ్, పందుల యాదగిరిగౌడ్, వెంకటరమణరెడ్డి, నల్ల యాదయ్య, నరసింహ, ఎడ్ల శ్రీరాములు, నగేష్, అంతిరెడ్డి, చెరుకు శ్రీరాములు, గోపి నాయక్, యాదయ్య పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి

- నీలగిరి మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి

నల్లగొండ టౌన్: నకారా పెన్షనర్స్ పోరాట యోధుడు అని నీలగిరి మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. నల్లగొండలోని పెన్షనర్స్ భవన్‌లో మంగళవారం నిర్వహించిన జాతీయ విశ్రాంత ఉద్యోగుల దినోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పెన్షనర్స్ సమస్యలను పరిష్కరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. పెన్షనర్ల భవన నిర్మాణమునకు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. అనంతరం మండల, జిల్లా స్థాయిలో నిర్వహించిన పెన్షనర్ల ఆటల పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన వారికి ఆయన బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా సీనియర్ పెన్షనర్లను సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్, జిల్లా అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్, కూర్వెళ్ల గిరిధర్, గాయం నారాయణరెడ్డి, మారం గోనారెడ్డి , శ్రీనివాసరావు, రంగయ్య, మోహన్ రావు, జిల్లా కార్యదర్శి జెల్లా శ్రీశైలం, ఆర్.అమృతారెడ్డి, మందడి శంకర్ రెడ్డి, యుగేందర్ రెడ్డి, ఆంజనేయులు, కృష్ణయ్య, నారాయణరెడ్డి, లింగయ్య, ఎండి హుస్సేన్, పిచ్చిరెడ్డి, సంతోష్‌రెడ్డి, వెంకటరెడ్డి, కత్తుల శంకర్, రామలింగం, సత్యం, వాసుదేవ్, రమేష్ పాల్గొన్నారు.



పెన్షనర్స్ భవన్‌లో నకారా విగ్రహానికి నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, పెన్షనర్లు

క్వార్టర్ ఫైనల్ దశకు ‘నల్లగొండ ప్రీమియర్ లీగ్’

నల్లగొండ: ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఎన్జీ కళాశాల మైదానంలో జరుగుతున్న నల్లగొండ ప్రీమియర్ లీగ్ సీజన్-5 క్రికెట్ పోటీలు క్వార్టర్ ఫైనలదశకు చేరుకున్నాయి. ఈ పోటీల్లో మొత్తం 64జట్లు పాల్గొనగా మంగళవారం 9జట్లు క్వార్టర్ ఫైనల్‌కు చేరాయి. పోటీలకు హాజరైన మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్ మాట్లాడుతూ ఈ నెల 20న జరిగే ముగింపు వేడుకల్లో విజేత జట్టుకు కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ. 2.116లక్షలు, ద్వితీయ జట్టుకు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ.1.116లక్షల నగదు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు, ఆర్గనైజర్స్ బోనగిరి ప్రభాకర్, కేసాని వేణుగోపాల్ రెడ్డి, అంగోతు ప్రదీప్ నాయక్, ముత్తినేని నాగేశ్వరరావు, ఆలకుంట్ల మోహన్ బాబు, కోమటిరెడ్డి శేఖర్ రెడ్డి, పాలకూరి శ్రీధర్ , రమేష్, ఏర్పుల శ్రవణ్ పాల్గొన్నారు.

విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు పునాదులు వేయాలి



పాఠశాల సిబ్బంది, విద్యార్థులతో రెవరెండ్ బ్రదర్ డియోనిగి టఫరెల్లో

రామగిరి(నల్లగొండ): విద్యార్థులు బంగారు భవిష్యత్తుకు పునాదులు వేయాలని సుపీరియల్ జనరల్ రెవరెండ్ బ్రదర్ డియోనిగి టఫరెల్లో అన్నారు. నల్లగొండ పట్టణంలోని మాన్ఫోర్ట్, సెయింట్ ఆల్ఫోన్సస్ పాఠశాలలను సుపీరియల్ జనరల్ రెవరెండ్ బ్రదర్ డియోనిగి టఫరెల్లో మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణతో నైతిక విలువలను పెంపొందించుకొని ఉన్నత స్థాయికి ఎదిగి,సమాజ శ్రేయస్సు కోసం పాటుపడాలని సూచించారు. అనంతరం పాఠశాల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రెవరెండ్ బ్రదర్ బాలఇన్న, కరస్పాండెంట్ రెవరెండ్ బ్రదర్ హృదయ్ కుమార్ రెడ్డి, ఆర్థిక సలహాదారుడు రెవరెండ్ బ్రదర్ చాకో, ప్రావెన్షియల్ సుపీరియర్ రెవరెండ్ బ్రదర్ జైకో తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషి

కేతేపల్లి: బీజేపీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మండల వెంకన్న కోరారు. మండలంలోని ఇనుపాముల గ్రామంలో మంగళవారం బీజేపీ బూత్ కమిటీల ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన నిరుపేదలకు అందేలా పనిచేయాలని సూచించారు. అనంతరం 277, 278 బూత్ కమిటీ అధ్యక్షులుగా తిరుగుడు శైలజ, చనగాని నాగరాజు, 279 బూత్ అధ్యక్షుడిగా తిరుగుడు జగదీష్ ఎన్నికయ్యారు. పార్టీ మండల అధ్యక్షుడు రాచకొండ గోపి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి గుడుగుంట్ల సాయన్న, గద్దం వేణుగోపాల్‌రెడ్డి, రాచకొండ శ్రీనివాస్, అయితగోని అనిత, బి.సతీష్, పిట్టల వెంకట్, ఉపేంద్రచారి పాల్గొన్నారు.



ఇనుపాములలో బూత్ కమిటీ అధ్యక్షులకు నియామక పత్రాలు అందజేస్తున్న నాయకులు

పీఏసీఎస్‌లో ఆన్‌లైన్ సేవలు ప్రారంభం

చిట్యాల: మండలంలోని వెలిమినేడు పీఏసీఎస్ కార్యాలయంలో ఆర్థిక లావాదేవిలకు ఆన్‌లైన్ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు వెలిమినేడు పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి పేర్కొన్నారు. చిట్యాల మండలం వెలిమినేడు పీఏసీఎస్ కార్యాలయంలో మంగళవారం ఆయన ఆన్‌లైన్ సేవలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. పీఏసీఎస్ కార్యాలయంలో నగదు చెల్లింపులతో పాటు ఆన్‌లైన్ సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇకపై క్యూ ఆర్ కోడ్‌తో పాటు ఫోన్ పే, గూగుల్ పే ద్వారా ఆర్థిక లావాదేవీలను కార్యాలయంలో నిర్వహించబడతాయన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి, డైరెక్టర్‌లు పిశాటి భీష్మారెడ్డి, గద్దం సత్తిరెడ్డి, టేకుల కవిత, ఏదుళ్ల అజిత్‌రెడ్డి, మామిడి శ్రీరాములు, బోయపల్లి స్వామి,మేడి అచ్చమ్మ, మురాల గోపయ్య, గంగాపురం భాస్కర్, సీఈఓ బోంతల రాజిరెడ్డి, సిబ్బంది, రైతులు అర్రూరీ జ్యోతి, మేడబోయిన దుర్గయ్య, వీరేష్, శ్రీను, సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఆన్‌లైన్ సేవలను ప్రారంభిస్తున్న రఘుమారెడ్డి

టీ కప్పలతో సమగ్ర శిక్షా ఉద్యోగుల నిరసన

నల్లగొండ టౌన్: తమ న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ సమగ్ర శిక్షా ఉద్యోగులు కలెక్టరేట్ ఎదుట చేపట్టిన దీక్షలో భాగంగా మంగళవారం టీ కప్పులతో నిరసన తెలిపారు. దీక్షకు మహిళా ఉద్యోగులు, ఉపాధ్యాయసంఘాలు, రాజకీయ పార్టీలు మద్దతు తెలిపాయి. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మొలుగూరి కృష్ణ, బొమ్మగాని రాజు, క్రాంతికుమార్, కంచర్ల మహేందర్, ఎమ్. నీలాంబరి కొండ చంద్రశేఖర్, గుమ్మల మంజులారెడ్డి, సావిత్రి, పుష్పలత, సాయిల్, వెంకట్, వెంకటేశ్వర్లు, ఎర్రమల్ల నాగయ్య, చందపాక నాగరాజు,బంటు రవి, లలిత, కొండయ్య, యాదయ్య, యాట వెంకట్, జి వెంకటేశ్వర్లు,ధార వెంకన్న, శ్రీనివాస్, వి రమేష్, వసంత, సుజాత, నిరంజన్, వెంకటకష్ణ, నాగయ్య , పింగళి శ్రీపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



టీ కప్పలతో దీక్ష చేస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగులు

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

చిట్యాల: కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ జిల్లా సంస్థాగత ఎన్నికల ఇంచార్జ్ కట్టా సుధాకర్‌రెడ్డి కార్యకర్తలకు సూచించారు. చిట్యాలలో మంగళవారం జరిగిన ఆ పార్టీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బూత్ కమిటీలను ఎన్నుకున్నారు. 98వ బూత్ కమిటీ అధ్యక్షుడుగా పాలకూరి వెంకన్నగౌడ్, 99వ బూత్ కమిటీ అధ్యక్షుడు కందాటి చంద్రారెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఆ పార్టీ నాయకుడు కూనురు సంజయ్‌దాస్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఆ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆ పార్టీ సీనియర్ నాయకుడు మాస శ్రీనివాస్, చికిలంమెట్ల అశోక్, గుండాల నరేష్‌గౌడ్, గంజి గోవర్ధన్, కందాటి చంద్రారెడ్డి బాసుక ఉదయ్, పన్నాల మోహన్ రెడ్డి, దోనూరి హనుమంత్‌రెడ్డి, తొర్పునూరి మల్లేష్, ముప్ప వెంకట్‌రెడ్డి, సూడి ధర్మేందర్‌రెడ్డి, పన్నాల జాన్‌రెడ్డి, కాలేటి రాము పాల్గొన్నారు.



చిట్యాలలో మాట్లాడుతున్న కట్టా సుధాకర్‌రెడ్డి

దయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని వినతి

మర్రిగూడ : మండల కేంద్రంలోని సీహెచ్‌సీ సెంటర్‌లో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య కోరారు.ఈ మేరకు మంగళవారం తహసీల్దార్ బక్క శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో పగిళ్ల సాయితేజ, జిల్లపల్లి శివ, సల్వోజు రామలింగాచారి, పగిళ్ల సాయి, రాజునాయక్ పాల్గొన్నారు.

ఏఎంసీ డైరెక్టర్‌కు అభినందన

కేతేపల్లి: నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ(ఏఎంసీ) డైరెక్టర్‌గా నియిమితులైన కేతేపల్లికి చెందిన మాందాసు పరుషయ్యగౌడ్‌ను స్థానిక గౌడసంఘం ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో గౌడసంఘం అధ్యక్షుడు అయితగోని సురేష్, మాందాసు వెంకటయ్య, ఎస్.మంగమ్మ, వెంకట్‌గౌడ్, అనిత, వీరయ్య, భిక్షం, పున్నయ్య, లచ్చయ్య పాల్గొన్నారు.

సర్వే రెమ్యునరేషన్ ఇవ్వాలని వినతి

మర్రిగూడ: సమగ్ర కుటుంబ సర్వే చేసిన ఎన్యుమరేటర్లకు రెమ్యునరేషన్‌ను చెల్లించాలని ట్రైబల్ టీచర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉదావత్ లచ్చిరాం కోరారు. మంగళవారం ఆయన తహసీల్దార్ బక్క శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేసి ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కెతావత్ శ్రీరామ్, విఠల్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

‘మధ్యాహ్న’ కార్మికుల బిల్లులు చెల్లించాలి

నల్లగొండ టౌన్: మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులు చెల్లించాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం కలెక్టరేట్ ఎదుట జరిగిన రెండు రోజుల మహాధర్నాకు ఆయన హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో పోలే సత్యనారాయణ, పెంజర్ల సైదులు, లక్కపాక రాజు, ఎస్.కె కరీమున్నీస, పానుగంటి లక్ష్మమ్మ, మేడి హంస, అల్లి అనురాధ, చింత సంగీత, వట్టి కోటి అంజమ్మ, దండ పుష్పలత, వేము ల ఇందిర, ఎస్ స్వాతి, వి సైదమ్మ పాల్గొన్నారు.

న్యాయం చేయాలి

నకిరేకల్ (శాలిగౌరారం) : వెనుకబడిన సంచార యాచక కులాలకు ప్రభుత్వం న్యాయం చేయాలని తెలంగాణ సంచార యాచక కులాల రాష్ట్ర నాయకుడు పర్వతం ఆంజనేయులు కోరారు. మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పాలకులు మారినా సంచార కులాల జీవన స్థితిగతులు మారలేదన్నారు. ప్రభుత్వం త్వరలో చేపట్టనున్న ఎస్సీ వర్గీకరణలో సంచార కులాలను చేర్చి 10 శాతం రిజర్వేషన్ కేటాయించాలని కోరారు. సమావేశంలో కడమంచి వెంకటయ్య, నారాయణ, సారయ్య, అంజయ్య, వెంకన్న పాల్గొన్నారు.

ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

నకిరేకల్ (శాలిగౌరారం) :విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్, యూత్ ఎన్‌పవర్‌మెంట్ ట్రైనర్ రేపాల మదన్‌మోహన్ ఆకాంక్షించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రూ. 10వేల విలువ గల క్రీడా సామగ్రిని మంగళవారం ఆయన అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు వెంకటేశ్వర్‌రావు, అంగర్ రిలీఫ్ గట్టుపల్లి అశోక్‌రెడ్డి, నిమ్మల పిచ్చయ్య, రాంమోహన్ రావు, శంబులింగారెడ్డి, జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం కోటమల్లయ్య, సత్యనారాయణ పాల్గొన్నారు.

రేపు‘చలో అసెంబ్లీ’

నల్లగొండ: ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ గురువారం చలో అసెంబ్లీ కార్యక్రమం చేపడుతున్నట్లు మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు లకుమాల మధుబాబు ఒక ప్రకటనలో తెలిపారు. మాలలను కించపరుస్తూ సీఎం వర్గీకరణ చేస్తామని చెప్పడం బాధాకరమని ఆవేదనవ్యక్తం చేశారు. మాలలు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

నిధులు మంజూరు చేయాలి

చండూరు : గ్రామీణ లింకు రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం మండల పరిధిలోని నెర్మట గ్రామ శాఖ సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో నాయకులు ఈరటి వెంకన్న, జెర్రిపోతుల ధనంజయ, అంతిరెడ్డి, బెల్లం స్వామి, ఈరటి వెంకన్న, గుయ్యని పందు పాల్గొన్నారు.